కొత్తూరులో 7.68 ఎకరాలలో పార్కు

- ఎర్ర చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్
- మూడు నెలల్లో ప్రజా వినియోగంలోకి
- రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి

విశాలాంధ్ర బ్యూరో – అనకాపల్లి : మండలంలో కొత్తూరు పంచాయతీకి ఉన్న ఎర్ర చెరువు, దాని పక్కనే ఉన్న డంపింగ్ యార్డ్ ప్రాంతంలో అందమైన ఉద్యానవనం (పార్క్), వాకింగ్ ట్రాక్, 40 అడుగుల రాబోతుందని మంత్రి అమర్నాథ్ తెలిపారు. చాలాకాలంగా అభివృద్ధికి నోచుకోని ఈ ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో సుందరీకరించి అనకాపల్లి, కొత్తూరు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు అందుబాటులోకి తీసుకురానట్లు ఆయన తెలిపారు ఈ నిర్మాణాలకు సంబంధించి అమర్నాథ్ గురువారం భూమి పూజ చేశారు. అనంతరం ఎర్ర చెరువు చుట్టుపక్కల ప్రాంతాన్ని మంత్రి తోపాటు, కలెక్టర్ రవి పటాన్ శెట్టి, జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ బీశెట్టి వరహా సత్యవతి తదితరులు సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ. ప్రస్తుతం ఉన్న ఎర్రచెరువును శుభ్రపరిచి దాని చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ చెరువును సుందరకరించడంతోపాటు, ప్రజలకు ఆహ్లాదం కలిగించే విధంగా తీర్చిదిద్దనున్నామినీ చెప్పారు. జడ్పీ వైస్ చైర్మన్ బీసెట్టి వరాహ సత్యవతి పూర్తి సహాయ సహకారాలతో, లారస్ ల్యాబ్స్ ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమం చేపడుతున్నామని చెప్పారు. చెరువుకి ఆనుకుని ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డ్ ను తొలగించి ఆస్థానంలో అందమైన పార్కును నిర్మించనున్నామని మంత్రి అమర్నాథ్ చెప్పారు. 7.68 ఎకరాల స్థలంలో ఉన్న ఈ ప్రదేశాన్ని స్థానిక ప్రజలను ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దుతామని ఆయన చెప్పారు. మూడు నెలల్లో ఈ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు అంకితం చేస్తామని అమర్నాథ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, అనకాపల్లి వైస్సార్సీపీ మండల పార్టీ కార్యదర్శి భీశెట్టి జగన్, జిల్లాపరిషత్ కో ఆప్షన్ మెంబర్ జోసెఫ్ , అనకాపల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడు మందపాటి జానకి రామరాజు, యువజన విభాగం అధ్యక్షుడు జాజుల రమేష్, కశింకోట మండల పార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు, లారస్ ల్యాబ్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

777వ రోజునకు విశాఖ ఉక్కు దీక్షలు

విశాలాంధ్ర – కూర్మన్నపాలెం : విశాఖ ఉక్కు పరి రక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన ఇన్స్ట్రుమెంటేషన్, క్యూఎటీడి కార్మికులు, టెలికం, డిన్ డబ్ల్యు విభాగాలకు చెందిన కార్మికులు దీక్ష శిబిరంలో పాల్గొన్నారు. వారి ఉద్దేశించి పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగంలో కొనసాగాలని ఉక్కు కార్మికులు చేపట్టిన నిరాహార ఉద్యమ దీక్షలు గురువారం నాటికి 777 రోజులుకు చేరుకున్నాయిని తెలిపారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తక్షణమే స్టీల్ ప్లాంట్ ప్రభుత్వరంగంలో కొనసాగుతుందని, మరియు ప్లాంట్ కు కావలసిన రా మెటీరియల్ కేటాయించి పూర్తి సామర్థ్యం తో ప్లాంట్ నడపాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కును అమ్మేయలని ఆలోచన వచ్చిన మోదీ ప్రభుత్వానికి బుద్ధి చెస్తాతాంఅనిఅన్నారు. యోధుల బలిదానలతో నిర్మించుకున్న విశాఖపట్నం ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటు వారికి అమ్మలని చూడటం అత్యంత దుర్మర్గంఅని అవేదిన వ్యక్త పరిచారు. . ఈ కార్యక్రమంలో కొండా శ్రీనివాస్ రెడ్డి, మోహన్ కృష్ణ, గుప్తా, చిరంజీవి, గణేష్, వర్మ, జయ ప్రకాష్,రాజబాబు,కే రామచంద్ర రావు ,వీరబాబు,సూరిబాబు, సత్యారావు అశోక్, వర ప్రసాద్,లోవ రాజు పిజివిడి.ప్రసాద్, నరేంద్ర కుమార్, ఉమా, ఏ కె నాయక్, కె.నాగేశ్వరావు రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర – కొమ్మాది : మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా ఆలయ అర్చకులు జరిపించడం జరిగింది. శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం ఎదురుగా ఆరు బయట స్టేజీ పై ఉదయం అభిజిత్ లగ్నంలో లిశ్రీలి లిసీతారాములలి లికళ్యాణ జరిపించి అనంతరం లిశ్రీరామలి లిపట్టాభిషేకంలి కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ, పట్నాల హరి ప్రసాద్, శర్మ హరి స్వామి, హరి చరణ్ తదితరులు జరిపించిరి, అనంతరం మధురవాడ చంద్రంపాలెం దుర్గానగర్2 వాస్తవ్యులు శ్రీ మెట్టా కూర్మారావు శ్రీమతి రాధ దంపతుల ఆర్థిక సహాయంతో కళ్యాణం విందు అన్నసంతర్పన నిర్వహించారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో సుమారు 5 వేలు మంది పాల్గొన్నారు, ఈ కళ్యాణ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్ దంపతులు, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు దంపతులు, పిళ్లా లోకేష్ దంపతులు, శ్రీనివాసరావు, ఉమాదేవి దంపతులు కూర్చొన్నారు, ఈ కార్యక్రమంలో జివియంసి జోన్ 2 కమీషనర్ శ్రీమతి కనకమహాలక్ష్మి, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర – యలమంచిలి/రూరల్ : శ్రీరామ నవమి వేడుకలను గురువారం భక్తులు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. ఈ వేదు కలను పురస్కరించుకుని రామా లయాల్లో వేద మంత్రోచ్ఛరణల మధ్య కన్నుల పండువగా రాములోరి కళ్యాణం జరిపారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో భాజా భజంత్రీలు, వేదమంత్రాలు, ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కళ్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వ హించారు. పెద్దపల్లి గ్రామంలో సాయంత్రం రథాన్ని లాగుతూ జై శ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ భక్తులంతా తమ భక్తిని చాటుకున్నారు.

ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

విశాలాంధ్ర – గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ 91, 92 వార్డులలో భాజీ జంక్షన్ పాత గోపాలపట్నం, ఇందిరానగర్, వెంకటాపురం రామాలయం ఆలయాల వద్ద జరిగిన సీతారామ కళ్యాణం కార్యక్రమంలో బెహరా విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బెహరా విజయ చైతన్య పాల్గొన్నారు. శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని దేవున్ని వేడు కున్నారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గ్రామ కమిటీ సభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంఎస్ఎఫ్ - 3 లోని ఇ - వెహికల్స్‌ను పరిశీలించిన ఏడీబీ డైరెక్టర్

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం : ఎమ్ ఎస్ ఎఫ్ –3 లోని ఈ వెహికల్స్‌ను సౌత్ ఈస్ట్ ఆసియా ఏడిబి డైరెక్టర్ పరిశీలించారు. గురువారం ఆయన జీ 20 సదస్సుకు హాజరైన సందర్భంగా పెదవాల్తేరు శాంతి ఆశ్రమ వద్ద ఉన్న ఎమ్ ఎస్ ఎఫ్ –3 లోని ఇ – వెహికల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇ – వెహికల్స్ ద్వారా ఇందనం పొదుపు తోపాటు పర్యావరణానికి ఎటు వంటి హాని ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఈ రవి కృష్ణ రాజు, పర్యవేక్షణ ఇంజనీరు కేవీఎన్ రవి, కార్యనిర్వాకి ఇంజనీర్ ఏడుకొండలు, అసిస్టెంట్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగవైభవంగా సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర – పద్మనాభం : మండలంలో పెద్దిపాలెం గ్రామంలో అభయాం జనేయ స్వామివారి దేవాలయం శ్రీ శ్రీశ్రీ సీతారాముల కళ్యాణము అంగరంగ వైభ వంగా తేదీ గురువారం అభిజిత్ లగ్నంలో ఉదయం11.00 గంటలకు ఆలయ ధర్మకర్త శ్రీ బావిశెట్టి ప్రసాదరావు దంపతులు ఆధ్వర్యంలో కూరకుల వెంకటేశ్వరరావు మాజీ గుడిలోవ ఛానల్ వాటర్ యూనియన్ ప్రేసిడెంట్, పివి.అప్పారావు, విఆర్ఓ, చెన్నా సత్య నారాయణ అండ్ బ్రదర్స్ రైస్ మిల్లర్స్, కె.మురళి పారడైస్ హోటల్ కె.వాసు, కె.రమేష్, కె.తాతరావు, జి.శ్రీను, ప్రసాద్ దంపతులు గ్రామస్తులు తో దైవజ్ఞులు గోపాలకృష్ణ, శ్రీనివాసరావు లతో ఉదయం 06.00 గంటలకు శ్రీ స్వామివారి ఉత్సవమూర్తులకు పాలాభిషేకం, పంచామృతాభిషేకం, పూలంగి సేవ తదితర సేవలు మరియు 11.00 గంటల కు స్వామివారి కళ్యాణము జరిపించారు.

పారిశుధ్య కార్మికులకు ఏకరూప దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర – యస్.రాయవరం : మండల కేంద్రం యస్.రాయవరం లో పంచా యతీ పారిశుధ్య కార్మికులకు ఏకరూవ దుస్తులు పంపిణీ చేశారు. దుబాసి తాతీలు జ్ఞాప కార్థం వారు బావ మరిది నాయుడు ఆర్థిక సహాయంతో ఈ దుస్తులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బైపా శ్రీనువాసురావు, వైసీపీ మండల కన్వీనర్ కొణతాల శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు బొలిశెట్టి శ్రీనివాసరావు, లక్కోజు ఆదిమూర్తి, కుర్రా కాశీ, దుబాసి జోగారావు, దుబాసి గోవిందు పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధికి సంత ఆసీలు

విశాలాంధ్ర – అచ్యుతాపురం : పంచాయితీ అభివృద్ధికి సంత ఆసీలు ఎంతగానో ఉపయోగ పడుతుందని సర్పంచ్ కూండ్రపు విమలా నాయుడు అన్నారు. బుదవారం స్థానిక పంచా యితీ కార్యాలయంలో వారపు సంత, రోడ్డు మార్జిన్, కొబ్బరి చెట్ల ఫల సహాయం నిమిత్తం ఆసీలు పాట నిర్వహించారు. తాళ్ళపాలెం గ్రామానికి చెందిన గళ్ళ కన్నాజీ రూ.7 లక్షల 94 వేలకు పాడుకున్నట్లు సెక్రటరీ అమ్మాజీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇఒపిఆర్‌డి ఎమ్.రాధిక, సచివాలయం సెక్రటరీ మనోహర్, పంచాయితీ అసిస్టెంట్ మూర్తి, బండారు కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

బాబాసాహెబ్ జయంతి పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర – దుంబ్రిగూడ : భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూట ముప్పై రెండవ జయంతోత్సవాల పోస్టర్ ను దుంబ్రిగుడ కేంద్రంలోని గురువారం అంబేద్కర్ యువజన సేవా సంఘం కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. వచ్చేనెల 14న నిర్వహించే బాబాసాహెబ్ జయంతోత్సవాలను మూడు రోజుల పాటుగా నిర్వహించ నున్నట్టు యువజన సేవా సంఘం సభ్యులు తెలిపారు. బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను మండల ప్రజలతోపాటు వివిధ ప్రాంతాల ప్రజానీకం 14 నుంచి 17 వరకు నిర్వహించనున్న వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. బాబా సాహెబ్ జయంతి పోస్టర్ ను ఆవిష్కరించిన వారిలో ఆ సంఘం గౌరవ అధ్యక్షులు కామెడీ పెద్ద సుబ్బారావు, మాజీ జెడ్పిటిసి సభ్యుడు ఎం శ్రీరాములు, వైయస్సార్ సేవ ట్రస్ట్ మహిళా అధ్యక్షురాలు కమ్మిడి నిర్మల, ఎం.స్వామి, పిఎసిఎస్ బ్యాంక్ మాజీ ప్రెసిడెంట్ కమ్మిడి భాస్కరరావు, అల్లూరి సీతారామరాజు యువజన సేవా సంఘం నాయకులు కామెడీ సూర్యప్రకాష్, ఎం సూర్య, తదితరులు పాల్గొన్నారు.

వలస కూలీల తరలింపు అరికట్టాలి : ఎస్టి కమిషన్ మెంబర్ రామలక్ష్మి

విశాలాంధ్ర – అనంతగిరి : కూలీలను తరలింపు తక్షణం అరికట్టి ఉపాధి పనుల్లో వారికి అవకాశం కల్పించాలని ఎస్టీ కమిషన్ మెంబర్ రామలక్ష్మి అధికారులు కోరారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అనంతగిరి, మెంటాడా మండలాలకు చెందిన పలువురు గిరిజనులను వలస కూలీల పేరిట కొందరు తరలిస్తున్నారని దీనిపై ఆయా మండలాల అధికారులు దృష్టి సారించాలని ఎస్టీ కమిషన్ సభ్యురాలు రామలక్ష్మి అన్నారు. బుధవారం మెంటాడా మండలంలో పర్యటించిన ఆమె తహసీల్దార్, ఎంపీడీఓ లను కలిసి కూలీల పేరిట గుర్ల గ్రామానికి చెందిన కొందరు స్థానిక గిరిజనులను మధ్యపెట్టి వేరే ప్రాంతాలకు తరలించి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని దీనిపై విచారణ చేపట్టాలని సూచించారు. అదే విధంగా అవసరం అయితే తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. ప్రభుత్వం ఓ వైపు ఉపాధి పనులు కల్పిస్తున్నప్పటికి మధ్యవర్తులు గిరిజనులను మధ్య పెట్టి ఈ విధంగా చేయటం సరికాదని అన్నారు. అల్లూరి, విజయనగరం జిల్లా అధికారులు స్పందించి వలస కూలీలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అభిప్రాయపడ్డారు

సీతారామస్వామి ఆలయానికి 60 సెంట్లు భూమి దానం

విశాలాంధ్ర – పాయకరావుపేట రూరల్ : మండలం లోని పాల్తేరు గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు భక్తజన సంద్రోహంతో ఘనంగా జరిగాయి. దివంగత దేవవరపు లోవరాజు కుమారులు హైకోర్టు న్యాయవాది దేవవరపు రాంబాబు (రాము) ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.దేవవరపు నాగేంద్ర, గాయత్రి, కేదార శెట్టి రామ్మోహన్రావు, రత్న వేణి దంపతులు కళ్యాణ కర్తలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమాలకి ముఖ్యఅతిథిగా కుమ్మరిలోవ తపోవనం సచ్చిదానంద సరస్వతి స్వామీజీ హాజరై భక్తులకు అనుగ్రహభాషణ చేశారు. ఈ సందర్భంగా దేవవరపు రాంబాబు, మాధవి దంపతులు 60 సెంట్లు పంట భూమిని సీతారాముల ఆలయానికి విరాళంగా అందజేశారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు.

అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర – కొయ్యూరు : మండల వ్యాప్తంగా సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని కాకరపాడు రాజేంద్రపాలెం కొయ్యూరు శరవన్నపాలెం తదితర పలు గ్రామాల్లో రామాలయాల్లో సీతారాముల కల్యాణ వేడుకను ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాల్లోని ఆలయాల్లో సీతారాములకు ప్రత్యేక పూజలు చేయడంతో పాటు గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీరామనవమి వేడుకలకు ప్రసిద్ధిగాంచిన కాకరపాడు రామాలయంలో జలుమూరి కుటుంబీకుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద భారీ అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో నిర్వహించిన నవమి వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు నేతలు పాల్గొన్నారు.

గాజువాక సిటీ : కర్నవానిపాలెం సీతారాముల దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి సీతా రాముల కళ్యాణ మహోత్సవంలో బీజేపి గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణం రెడ్డి నరసింగరావు జ్యోతి దంపతులు సిరసపల్లి అప్పారావు మరిడమ్మల దంపతులు పాల్గొన్నారు. అనంతరం బారీ అన్నసమారాదన ప్రారంబించారు. ఈ కార్య క్రమంలో కార్పొరేటర్ స్టాలిన్, కర్ణం కనకరావు, తహశీల్దారు చిన్నికృష్ణ దంపతులు, గుటూరు శంకరరావు దంపతులు, కరణంరెడ్డి రాము, గొంతిన దేముడు, సాలాపు నూకరాజు, జనపరెడ్డి మణి, కరణం.రామకృష్ణ, చిన్ని,తాతబాబు, రమణ,జనపరెడ్డి సురేష్, శివ, జీలకర్ర రమణ, కట్టా పద్మ మరియు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రావికమతం : మండలంలో శ్రీ రామ నవమి సందర్భంగా పలు గ్రామాల్లో సీతారామ కళ్యాణం ఘనంగా నిర్వహించారు కొత్తకోట గుమ్మడి వీధీ రామాలయంలో సీతారామ కళ్యాణం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఉత్సవ విగ్రహాలను గ్రామ పురవీధుల్లో మేళా తాళాలు తో ఊరేగింపు అనంతరం సీతారాముల విగ్రహాలు దాత శీలం కళ్యాణ కుమార్ వాణి దంపతులు చే వేద మంత్రాలు నడుమ సీతా రామ కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు అనంతరం బారీ అన్నసమారాధన లో పలువురు గ్రామస్తులు పాల్గోని అన్నప్రసాదాన్ని స్వీకరించారు అలాగే శివాలయంలో ఆర్యవైశ్య లు సీతారామ కళ్యాణం అన్నసమారాధన నిర్వహించారు ఈ కార్యక్రమంలో జెడ్ పి టి సి తలారి రమణమ్మ డిసీఎంస్ డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ్ శీలం శంకర్రావు సర్పంచ్ కోన లోవరాజు పందలదేవ కుంచా శంకర్రావు పూడి దేవ గుమ్మడి దొరబాబు కేదారిశెట్టీ గున్నాజీ గుమ్మడి రమేష్ కోసిరెడ్డి శివాజీ పుల్లా నాని పలువురు మహిళలు పాల్గొన్నారు.

కోటవురట్ల : మండలంలో వివిధ గ్రామాల్లో ఉన్న రామాలయాల్లో శ్రీరామనవమివేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. కోటవురట్ల సంతబయల లో ఉన్న రామాలయం, బిసి కాలనీ పేటలో ఉన్న రామాలయం, కైలాసపట్నం తదితర గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్న సంతార్పణ చేశారు. సీతారాములు కళ్యాణం మహోత్సవం సందర్భంగా భక్తులు ఉదయం నుండి రామాలయాల వద్దకు చేరుకొని సీతారాముల వారికి ప్రత్యేక పూజలు చేసి వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతుల బ్యాక్లాగ్ ఉద్యోగముల భర్తీ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర – పాడేరు : ఉమ్మడి విశాఖపట్నం జిల్లా (విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు) వివిధ ప్రభుత్వ శాఖలలో విభిన్న ప్రతిభావంతులకు దివ్యాంగులకు కేటాయించబడిన 24 బ్యాక్లాగ్ ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయుటకు ఉమ్మడి విశాఖపట్నం జిల్లాకు చెందిన విభిన్న ప్రతిభావంతుల నుండి ధరఖాస్తులు ఆహ్వానించడమైనదని కలెక్టర్ కార్యాలయం నుండి ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థి వయస్సు ధరఖాస్తు చేసేనాటికి 18 సంవత్సరములు పైబడి, ది.01-07-2023 నాటికి 52 సంవత్సరములు దాటి ఉండరాదని అన్నారు . ధరఖాస్తుల స్వీకరణకు ఆఖరు తేది.13-04-2023. అంధులకు ఉద్యోగ ఖాళీలు (9),బధిరులకు ఉద్యోగ ఖాళీలు (8), శారీరక వైకల్యం గల వారికి ఉద్యోగ ఖాళీలు (7) కలవు. అవసరమైన కనీస అర్హతలు తెలియజేసే పూర్తి నోటిఫికేషన్, పోస్టుల వారీగా వివరాలు, సూచనలు మరియు ధరఖాస్తు ఫారముతో సహా %https://visakhapatnam.ap.gov.in% వెబ్సైట్ నుండి పొందవచ్చునని తెలిపారు. పూర్తి చేయబడిన ధరఖాస్తులు సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, రాణీ చంద్రమణీ దేవి ఆసుపత్రి ప్రాంగణం, పెద వాల్తేర్ జంక్షన్, విశాఖపట్నం-530017 అను చిరునామాకు తేది.13-04-2023 సాయంత్రం గం။ 5.00 లోపు కార్యాలయపు పని దినములలో స్వయంగా గాని లేదా పోస్టు ద్వారా గాని అందజేయవలని అన్నారు . గడువు తేదీ తదుపరి అందిన ధరఖాస్తులు స్వీకరించబడవని పేర్కొన్నారు .

వాడవాడల వైభవోపేతంగా సీతారామ కళ్యాణం

విశాలాంధ్ర – సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరహాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం తరుపున గురువారం విజయనగరం జిల్లా.రామతీర్థంలో జరిగే సీతారామ కళ్యాణ మునకు కార్యనిర్వహణాధికారి వి త్రినాధ రావు దంపతులు అర్చక బృందము ఆలయ అధికారులు పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమ ర్పించారు. అదేవిధంగా గంగధార వద్ద ఉన్న సీతారామ లయంలోనూ, గాలిగోపురం ఎదురుగా ఉన్న కాశీవిశ్వేశ్వర ఆలయంలో సీతారామూల కళ్యాణం నయనానందంగా జరిగింది. శ్రీరాముడు వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి, గురువారము నాడు పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహూర్తంలో అంటే మధ్యాహ్నం 12 గంటల వేళలో త్రేతాయుగంలో జన్మించాడు. ఆ మహనీయుని జన్మ దినమును ప్రజలు పండుగగా జరుపుకుంటారు. పదునాలుగు సంవత్స రములు అరణ్యవాసము, రావణ సంహారము తరువాత శ్రీరాముడు సీతాసమేతంగా అయోధ్యలో పట్టాభిషిక్తుడైనాడు, ఈ శుభ సంఘ టన కూడా చైత్ర శుద్ధ నవమి నాడే జరిగినదని ప్రజల విశ్వాసము. శ్రీ సీతారాముల కళ్యాణం కూడా ఈరోజునే జరిగింది. ఈ చైత్ర శుద్ధ నవమి నాడు యావత్ భారతదేశంతో పాటు రాష్ట్రం నలు మూలల్లోను , 89, 94, 92, 98 వార్డ్ పరుదుల్లో ఉన్న గ్రామాలల్లో సీతారామ కళ్యాణ ఉత్సవాన్ని వైభవోపేతంగా అర్చక స్వాములు జరిపించారు.

చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర – చోడవరం : ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి. వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ పిలుపు మేరకు ప్రస్తుతం జరుగుతున్న శు క్రవారం నిర్వహించనున్న ఛలో కలెక్టరేట్ ను విజయవంతం చేయాల్సిందిగా అనకాపల్లి జిల్లా సంఘం గౌరవ అధ్యక్షులు కొల్లి చిన్న అప్పారావు మాదిగ కోరారు. పార్లమెంట్ సమవేశంలో మాదిగలకు, మాదిగ ఉపకూలాలుకు ఏబిసిడి వర్గీకరణను చట్ట బద్ధమైన బిల్లు ను ప్రవేశ పెట్టాలనే ప్రధానమైన డిమాండ్‌తో అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో 7 నియోజక వర్గలు ఇన్‌చార్జీలు, ఈ కార్యక్రమానికి బాధ్యత వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి ఎలుసూరి గాటీలు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

విశాఖలో ఆటో డ్రైవర్‌పై హత్యాయత్నం

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం : ఆర్టీసీ కాంప్లెక్స్ లలిత జ్యువెలర్స్ చెప్పులు కుట్టేవాడు కత్తితో ఆటో డ్రైవ్ పై హత్యాయత్నం. ఆర్టీసీ కాంప్లెక్స్ లలిత జ్యువెలర్స్ ఎదురుగా చెప్పులు కుట్టినవాడు ఆటో పక్కకి అడగగా మాట వినలేదని కొబ్బరి బోండాలు కత్తితో బుర్రపై దాడి చేసిన ఘటన స్థానికంగా అందర్నీ ఉలిక్కిపాటు చేసింది. వెంటనే సంఘటనా స్థలానికి స్పందించిన రెండో పట్నం పోలీసులు.ఆటో డ్రైవర్ శ్రీనివాస్ ని చికిత్స నిమిత్తం కేజీహెచ్ హాస్పిటల్ కు పోలీసులు తరలించారు. గాజువాక శ్రీనగర్ చెందిన ఆర్.శ్రీనివాస్ (38) ఆటో డ్రైవర్ పోలీసులు గుర్తించారు. నిందితున్నే అదుపులో తీసుకున్న రెండో పట్టణ పోలీసులు.కేసు నమోదు 2 టౌన్ పోలీసులు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

బంద్ జయప్రదం చేయాలని అరకు లోయలో బైక్ ర్యాలీ

విశాలాంధ్ర – అరకులోయ : బోయ వాల్మీకులను, బెంతు వరియాలను గిరిజన జాబితాలో చేరిస్తూ రాష్ట్ర అసెంబ్లీ చేసిన తీర్మానానికి వ్యతిరేకంగా అఖిలపక్ష సంఘాలు పిలుపునిచ్చిన ఈ నెల 31వ తేదీ బందును జయప్రదం చేయాలని గిరిజన సంఘం ఎస్ఎఫ్ఐ, ప్రజా సంఘాలు గురువారం అరకులోయ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించాయి. మన్యం బంద్ విజయవంతం చేయాలని ప్లే కార్డులు ప్రదర్శిస్తూ గిరిజన సంఘాల నేతలు ప్రజా సంఘాల ప్రతినిధులు అరకులోయ పట్టణం నుండి ఎండపల్లి వలస మీదగా అరుగు సంత బయలు వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా బందుకుప్రతి ఒక్కరు మద్దతు పలకాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సంఘాల నాయకులు కిల్లో సురేంద్ర, పొద్దు బాలదేవ్, కే రామారావు, రామన్న, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా శ్రీరామనవమి వేడుకలు

విశాలాంధ్ర – నర్సీపట్నం : వాడవాడల శ్రీరామనవమి వేడుకలు కన్నుల పండువగ జరిగాయి. గురువారం తెల్లవారుజాము నుంచే స్వామివారికి ఆలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని కొత్త వీధి ,రామారావు పేట, గచ్చపు వీధి, వెంకు నాయుడుపేట, శారద నగర్ అయ్యరక రామ కోవెల , కోమటి వీధి లో వెలసిన పురాతన శ్రీరాముని ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా కళ్యాణ మహోత్సవాలు నిర్వహించారు. కొత్తగా పెళ్లయిన జంటలు కళ్యాణ మహోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వెలమ వీధి శ్రీరాముల ఆలయంలో డిసిసిబిచైర్పర్సన్ చింతకాయల అనిత సన్యాసి పాత్రుడు దంపతులు స్వామివారికి వస్త్రాలు సమర్పించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు పలు గ్రామాలలో ఉన్న ఆలయాలలో అన్న సంతర్పణ నిర్వహించారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం, కొత్తకోట

ఆర్.సి. నెం.02/0222 తే:31-03-2023ది

టెండర్ నోటీసు

అనకాపల్లి జిల్లా రావికమతం మండలం కొత్తకోట గ్రామపంచాయితీ 2023-24 సం.నకు ఈ దిగువ సుదహరించిన పనులు నిర్వహణకు గాను పంచాయితీ కార్యదర్శి వారిచే తే. 31-03-2023 ది శుక్రవారం ఉదయం గం. 10.00 నుండి మధ్యాహ్నం గం. 1.00 వరకు సీలు వేసిన టెండర్లు తీసుకొని అదేరోజు మధ్యాహ్నం గం. 2.00 లకు హాజరై టెండర్‌దారుల సమక్షంలో తెరువబడును. టెండర్‌దారులు షెడ్యూల్ లోని పనికి ఎదురుగా చూపబడిన దరావత్తు పంచాయితీ కార్యాలయంలో చెల్లించి రశీదు జతపరచవలయును. మిగిలిన విషయములు కార్యాలయం పనిచేయు వేళలో వచ్చి తెలుసుకొనవలయును.

వ.నెం.	సంవత్సరం	పని వివరము	ధరావత్తు	కాలం
1)	2023-24	పారిశుధ్య పనుల నిర్వహణ	రూ. 2000/-	1-4-2023 నుంచి 31-3-2024 వరకు
2)		మంచినీటి సరఫరా నిర్వహణ PWD scheems మోటార్స్ స్విచ్ ఆన్ ఆఫ్ చేయుట మరియు పైప్‌లైన్ మరమ్మతు చేయుట	రూ. 1500/-	"
3)		వీధి దీపముల నిర్వహణ	రూ. 1000/-	"
4)		పారిశుధ్య పనుల పర్యవేక్షణ	రూ. 1000/-	"

నోట్ : 1. పారిశధ్య పనుల నిర్వహణ ప్రతి దినము ఉదయం గం. 6.00 నుండి 10.00 వరకు మరియు మధ్యాహ్నం గం. 2.00 నుండి సాయంత్రం 5.00 వరకు పంచాయితీ కార్యదర్శి సూచనల మేరకు పనులు చేయువలయును. పారిశుధ్యంతో వచ్చు చెత్తాచెదారములు ట్రాక్టర్‌తో కార్యదర్శి వారు సూచించిన ప్రదేశంలో పోయువలయును. షెడ్యూల్‌లోని పనులకు దాఖలు కాబడిన టెండర్ మొత్తమును పంచాయితీవారు కాయపరిచిన పిదప శ్రీ జిల్లా కలెక్టర్ (పం.వి) అనకాపల్లి వారు మంజూరు చేసిన మొత్తమును మాత్రమే వారి అనుమతి ఉత్తర్వులు పొందిన పిదప పంచాయితీ నిధులు నిల్వ మేరకు చెల్లింపులు జరుపబడును.

పంచాయితీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ, కొత్తకోట, రావికమతం

శ్రీసత్యసాయి అమృత ధార గిరిజనులకు వరం

విశిష్ట ఇన్సూరెన్స్ బ్రోకింగ్ కంపెనీ జనరల్ మేనేజర్ శ్రీరామ శాస్త్రి

విశాలాంధ్ర - చింతపల్లి : శ్రీ సత్య సాయి అమృత ధార ద్వారా వందలాది గిరిజన గ్రామాలకు శ్రీ భగవాన్ సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో రక్షిత త్రాగునీటిని కల్పించడం వరమని హైదరా బాద్ కు చెందిన విశిష్ట ఇన్సూరెన్స్ బ్రోకింగ్ కంపెనీ జనరల్ మేనేజర్ శ్రీరామ శాస్త్రి అన్నారు. మండలం లోని చౌడుపల్లి పంచాయతీ బయలు కించంగి పెద్ద వీధి గ్రామంలో గ్రామస్తులు గురువారం శ్రీరామనవమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని విశిష్ట ఇన్సూరెన్స్ బ్రోకింగ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ గొట్టిముక్కల మోహన వంశీ, ఆయన కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేసిన సిరివెన్నెల సీతారామశాస్త్రి సోదరుడు విశ్రాంత ఉద్యోగి, బ్రోకింగ్ కంపెనీ జనరల్ మేనేజర్ శ్రీరామ శాస్త్రి లకు బయలుకించంగి గ్రామస్తులే గాక, ఆ గ్రామంలోని వివిధ వీధులు, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన సత్యసాయి భక్తులు వందల సంఖ్యలో విచ్చేసి విశిష్ట అతిధులను సాంప్రదాయం నృత్య ప్రదర్శనలు, ధూప దీప నైవేద్యాలు, పాద పూజలతో సాధర స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో భగవాన్ సత్యసాయి ట్రస్ట్ నేతృత్వంలో గ్రామస్తులు నిర్మించుకున్న అమృత ధార త్రాగునీటి ట్యాంక్ అదే క్రమంలో గ్రామంలో ఏర్పాటు చేసుకున్న ఐదు నీటి కుళాయిలను వారు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సాంప్రదాయ శ్రీరామనవమిని తిలకించడంతోపాటు, గిరి గ్రామాలలో ప్రకృతి సహజ సిద్ధ వనరులను చూసేందుకు ఈ ప్రాంతానికి రావడం జరిగింది అన్నారు. చిన్న చిన్న గిరి గ్రామాలలో సైతం సత్యసాయి ట్రస్ట్ ద్వారా మూర్తి ఆధ్వర్యంలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి గ్రామస్తుల స్వచ్ఛందంగా శ్రమదానం ద్వారా నీటి సమస్యను పరిష్కరించుకునేందుకు చేసిన ప్రయత్నం అభినందనీయమన్నారు. ఇప్పటికే సుమారు 600 పైగా గిరి గ్రామాలలో సత్య సాయి ట్రస్టు ద్వారా గ్రామస్తుల భాగ్యస్వామ్యంతో త్రాగునీటి సమస్యలు పరిష్కార దిశగా గ్రామస్తులు స్వచ్ఛందంగా చేసుకుంటున్న సేవ హర్షించదగ్గ పరిణామం అన్నారు. స్వయంకృషితో ఊట నీటిని నాలుగు కిలోమీటర్ల దూరం నుండి కొండను త్రవ్వి పైపులు ఏర్పాటు చేసుకుని గ్రామంలోకి నీరు చేరేలా ట్యాంక్ ను నిర్మించుకొని అక్కడనుండి గ్రామంలోని అన్ని వీధులకు నీరు వచ్చేలా కుళాయిలు ఏర్పాటు చేసుకోవడం మెచ్చుకోదగిన విషయం అన్నారు. ఇటువంటి గిరి గ్రామాలలో సాంప్రదాయ బద్ధంగా జరుగుతున్న శ్రీరామనవమి వేడుకలలో పాల్గొనడానికి రావడం ఆనందంగా ఉందన్నారు. గ్రామస్తులంతా వారి వారి అవసరాలను ఐకమత్యంతో పరిష్కరించు కుంటే సమస్య సులభతరంగా పరిష్కారం అయ్యే అవకాశాలు మెండుగా ఉంటాయని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో శ్రీ సత్య సాయి శ్రీరామ నామస్మరణతో గ్రామం మార్మోగింది ఈ కార్యక్రమంలో ఆ పంచాయతీ సర్పంచ్ జీ లలిత, సింహాచలం దంపతులు ఎంపీటీసీ సభ్యురాలు మీనా కుమారి, మచ్చలింగం దంపతులు మాజీ ఎంపీపీ సాగిన దేవుడమ్మ వీరన్న పడాల్ దంపతులు, మాజీ సర్పంచ్లు సాగిన కృష్ణ పడాల్, అప్పలమ్మ దంపతులు, సిపిఐ పార్టీకి చెందిన అంజలి శనివారం సర్పంచ్ పి రాజు బాబు, గ్రామ పెద్ద, పూజారి అరదా గంగన్న దొర, మాజీ ఎంపీటీసీ వీరబాబు, పంచాయతీ వార్డు సభ్యుడు కే కరుణానిధి, సత్యసాయి సేవా ట్రస్ట్ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పెదగుముల్మూరులో పౌర హక్కుల దినోత్సవం

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండలంలో పెదగుముల్మూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు.

ఈ సందర్భంగా తహసీల్దార్ శ్యామ్ మాట్లాడుతూ. దళిత కాలనీల్లో సమస్యలు పరిష్కరించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుల, మత వివక్ష లేకుండా కలిసి మెలిసి ఉండాలని సూచించారు. అదే సమయంలో ఎస్సీ కాలనీకి చెందిన ఒక పెద్ద మాట్లాడుతూ ఎస్సీలకు ఇచ్చిన మేడికోండ పట్టాలు సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామచంద్రమూర్తి, సర్పంచ్ కె.నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

విశాఖలో రిటైల్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించిన అల్టిగ్రీన్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : భారతదేశంలో సుప్రసిద్ధ వాణిజ్య విద్యుత్ వాహన తయారీదారు అల్టిగ్రీన్ ఇటీవలనే తమ పూర్తి సరికొత్త ఎక్స్‌పీరియన్స్ కేంద్రాన్ని విశాఖపట్నంలో ప్రారంభించింది. భారతదేశంలో కంపెనీకి ఇది 30వ డీలర్‌షిప్. అంతకు ముందు ముంబై, చెన్నై, హైదరా బాద్, ఢిల్లీ, బెంగళూరులలో సంస్థ తమ కేంద్రాలను ప్రారంభించింది. విశాఖపట్నంలోని ఈ నూతన ఎక్స్‌పీరియన్స్ కేంద్రం నగరంలోని ఈవీ ప్రియులకు అల్టిగ్రీన్ యొక్క విస్తృత శ్రేణి కార్గో వాహనాలను ప్రత్యక్షంగా పరిశీలించే అవకాశం అందిస్తుంది. భాగస్వామ్య పరంగా, దక్షిణ భారతదేశంలో విఖ్యాత ఆటోమొబైల్ డీలర్‌షిప్‌లలో ఒకటైన లక్ష్మి గ్రూప్‌తో భాగ స్వామ్యం చేసుకుంది. ఈ సందర్భంగా అల్టిగ్రీన్ నేషనల్ హెడ్ నెట్ వర్క్ డెవలప్‌మెంట్ అండ్ చార్జింగ్ మాట్లాడుతూ సస్టైయినబల్ లాస్ట్‌మైల్ మొబిలిటీ దిశగా వాణిజ్య వాహనాల అవసరాలను తీర్చనున్నామన్నారు. లక్ష్మి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకాంత్ ఎర్రబల్లి మాట్లాడుతూ ' ఈ భాగస్వామ్యంతో విశాఖపట్నంలో ఈవీ విప్లవం తీసుకురానుందని చెప్పారు.

సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో సివిక్ ప్రోగ్రాం

విశాలాంధ్ర - చింతూరు : చింతూరులో గురువారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో, ఈ/42 బి యన్ బెటాలియన్ ఆధ్వర్యంలో సివిక్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ ప్రోగ్రాం లో పేద గిరిజనులకు వ్యవసాయం చేసుకోవడానికి పారలు, గునపాలు, మంచినీటి డ్రమ్ములు, రేడియోలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ పి.దివాకర్, డిప్యూటీ కమాండెంట్లు జేఎస్ శకావత్, నితిన్ జల్ది, స్థానిక సీఐ అప్పలనాయుడు, వైద్య ఆరోగ్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

35 వార్డులో మహా అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : శ్రీరామనవమి శుభ సందర్భంగా విశాఖ దక్షిణ నియోజకవర్గం 35వ వార్డు పరిధి సిహార్స్ జంక్షన్ రామకృష్ణ వీధిలో కొలువై వున్నా శ్రీ రాముల వారి ఆలయం ప్రాంగ ణంలో శ్రీ వినాయక రామ శివాలయం సంఘం ఆధ్వర్యంలో మహా గొప్ప అన్నదాన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథులగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్, బొల్లవరపు జాన్ వెస్లీ చేతుల మీదుగా వచ్చిన భక్తులు అందరికీ అన్న ప్రసాదం వడ్డించారు. అనంతరం మాట్లాడుతూ ఈయొక్క 35వ వార్డు శ్రీ వినాయక రామ శివాలయం సంఘం ఆధ్వర్యంలో ప్రతి శ్రీరామనవమి సుమారు 5000 మందికి అన్నదాన కార్యక్రమం జరపడం శుభపరి ణామన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 35వ వార్డు అధ్యక్షులు. అలుపన కనకారెడ్డి, 27వ వార్డు అధ్యక్షులు నీలపు సర్వే శ్వరరెడ్డి, సంఘం ప్రెసిడెంట్ నందవరపు శివ, మంగరాజు, వార్డు వైఎస్ ఆర్సిపి నాయకులు, మల్ల బుజ్జి, గండి బోయిన రమణ పాల్గొన్నారు.

నేడు రాష్ట్ర బంద్‌కు జాతీయ అల్లూరి యువజన సంఘం సంపూర్ణ మద్దతు

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : గిరిజన, ఆదివాసీ సంఘాలు నేడు తలపెట్టిన మన్యం బందు కు జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం తరపున సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని, యువజన సంఘం వ్యవస్థాపకులు పడాల వీరభద్రరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బోయ వాల్మీకి లను ఎస్టి జాబితాలో చేర్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈనెల 24న అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశ పెట్టడం అన్యాయమన్నారు, ఈ తీర్మానాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముందు ఎలక్షన్ పెట్టుకుని ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం ఓట్ల రాజకీయంగా ఆయన అభివర్ణించారు, ఆదివాసీలకు ఆమోదయోగ్యం కానీ ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని పడాల వీరభద్రరావు కోరారు, మా సంఘము ద్వారా గిరిజన సంఘానికి పూర్తి సంపూర్ణ మద్దతిస్తున్నామన్నారు.

బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చరాదు

విశాలాంధ్ర - జిమాడుగుల : రేపు జరగబోయే మన్యం బందును జయప్రదం చేయాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాగిన ధర్మన్నపడాల్ పడాల్ జిమాడుగుల మండలంలో గల గేమ్మిలి పంచాయతీలో విస్తృతంగా ప్రసారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనేతరులైన బోయ వాల్మీకులను బెంతు రియలను ఎస్టీ జాబితాలో చేరిస్తామని మార్చి 24వ తారీఖున రాష్ట్ర ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టగా మన ఏడుగురు గిరిజన ఎమ్మెల్యేలు వ్యతిరేకించకపోవడం చాలా బాధాకరం కావున ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బోయ వాల్మీకి తీర్మానాన్ని వెంటనే రద్దు చేయాలని జీవో నెంబర్ 3ను చట్టబద్ధత కల్పించాలని గిరిజన స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ జారీ చేయాలని కోరుతూ రేపు జరగబోయే మన్యం బందును గిరిజనులు ముక్తకంఠంతో విజయవంతం చేయాలని గిరిజన ఉద్యోగ విద్యార్థి మహిళ కార్మిక వివిధ రాజకీయ పార్టీలకు గిరిజన సంఘం కోరుతుంది అలాగే బోయ వాల్మీకి తీర్మానంపై గిరిజన ఎమ్మెల్యేలు తమ వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాగిన ధర్మన్న పడాల్ సాగిన శ్రీకాంత్ సాగిన వీరన్నపడాల్ గబ్బాడి ఈశ్వరరావు గబ్బడి వెంకట్రావు సాగిన రవణపడాల్ ఆర్లబు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

నేడు మన్యం బంద్‌కు తెదేపా సంపూర్ణ మద్దతు

తెదేపా మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు పూర్ణ చంద్రరావు, లక్ష్మణ్

విశాలాంధ్ర - చింతపల్లి : బోయ వాల్మీకులు, బెంతి ఒరియలను గిరిజన తెగల జాబితాలో చేర్చడాన్ని నిరసిస్తూ నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త మన్యం బంద్‌కు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆ పార్టీ చింతపల్లి మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు కిలో పూర్ణ చంద్రరావు, లక్ష్మణ్ అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ గిరిజనుల పక్షపాతి అని చెప్పుకుంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గిరిజనులకు నష్టం కలిగించే నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఈ నిర్ణయాల పై గిరిజన ఎమ్మెల్యే లు ప్రశ్నించక పోవడం బాధాకరమన్నారు. గిరిజనులకు నష్టం కలిగించే ఇటువంటి నిర్ణయాలను నిరసిస్తూ చేపట్టిన బంద్ ను జయప్రదం చేసేందుకు తమ పార్టీ అన్ని విధాలా మద్దతు ఇస్తుందని, పార్టీ శ్రేణులు విధిగా బంద్ లో పాల్గొని బంద్ విజయ వంతానికి సహకరించాలని వారు పిలుపునిచ్చారు.

నేటి మన్యం బంద్ విజయవంతం చేయండి

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ,గిరిజన సంఘం,ఆదివాసీ జెఏసీ ఆధ్వర్యంలో ఈనెల 31న తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త బందును జయప్రదం చేయాలంటూ మండల కేంద్రంలో కరపత్రాలు పంచుతూ, గోడ పత్రాలు అంటించి, విస్తృత ప్రచారం నిర్వహించారు, బందుకు సహకరించాలంటూ ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది,బ్యాంకులు, పాఠశాలలు సిబ్బంది, వ్యాపారస్తులు సహకరించాలని కోరారు,అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తహశీల్దార్ సుబ్రహ్మణ్య ఆచారికి అందజేశారు, జగన్ అసెంబ్లీలో చేసిన తీర్మానం ఉప సంహరించుకోకుంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ నేపథ్యంలో ఈనెల 31న జరిగే రాష్ట్ర వ్యాప్త మన్యం బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం ఆదివాసీ జేఏసీ నాయకులు పాండవుల సత్యనారాయణ, కాళ్ళ రాజబాబు, వి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మనిషి జన్మ విశిష్టతను చాటిచెప్పిన పురుషోత్తముడు శ్రీరాముడు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : మనిషి జన్మకు ఉన్న విశిష్టతను చాటిచెప్పిన పురుషోత్తముడు శ్రీరాముడని దక్షిణ నియోజకవర్గ జనసేన నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్, డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. దక్షిణ నియోజకవర్గంలోని పలు వార్డులలో గల ఆలయాలలో డాక్టర్ కందుల ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.30 32, 33, 34, 35, 36, 37, 39 వార్డులలో అంగరంగ వైభవంగా ఈ వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ భారతదేశంలో ధర్మ బద్ధ జీవనానికి నిలువెత్తు నిర్వచనం శ్రీరాముడని చెప్పారు. మనిషి ఇలా బ్రతకాలి అని ఒక ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో దక్షిణ నియోజకవర్గంలో ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలను నిర్విరామంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కుల మతాలు కతీతంగా చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుం దన్నారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన అభిలాషించారు. ఆ శ్రీరాముని ఆశీస్సులు అందరికీ ఉండాలని అన్నారు. వచ్చే ఎన్నికల తర్వాత రాష్ట్రంలో వచ్చేది కచ్చితంగా శ్రీరామరాజ్యం అని చెప్పారు. జనసేనకు పెరుగుతున్న ఆదరణ బట్టి చూస్తే కచ్చితంగా తమ పార్టీ ఎన్నికలలో ప్రత్యర్థి పార్టీలను దీటుగా ఎదుర్కొని ఊహించని విజయం సాధించి ప్రభంజనం సృష్టిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో జనసేన నాయకులు బొడ్డేపల్లి రఘు, త్రినాథ్, గాజుల శ్రీను, రఘు, మంగ, టి.అరుణ, కుమారి, రోజీ, జోగి, పవన్, సతీష్,అశోక్, యజ్ఞేశ్వరి, నగేష్, కందుల బద్రీనాథ్, కందుల కేదార్నాథ్ తో పాటు పలువురు జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

అక్కడ మాంసాహారమే నైవేద్యం !

విశాలాంధ్ర - కే కోటపాడు : శ్రీరామనవమి హిందువులు ఆరాధ్య దైవంగా జరుపు కునే పెద్ద పండుగ. ప్రతి గ్రామంలోనూ రామకోవెళ్ళ వద్ద, చలువ పందిళ్ళు వేసి రాముల వారి కళ్యాణం జరుపుతుంటారు. ప్రతి ఇంట వడపప్పు, పానకం నైవేద్యంగా పెడతారు. ఈ మండలం సైడమ్ పేట గ్రామంలో అందుకు విరుద్ధంగా రాములవారి ఉత్సవాలను ఎంత ఘనంగా జరుపుతుంటారో అంతే ఆనందంగా మాంసాహారం వండుకుని ఆరగిస్తారు. ఇదేమి వింత ఆచారం అని ఎవరైనా అడిగితే, ఇది ఎన్నో ఏళ్ల నుండి మా గ్రామంలో సాంప్రదాయంగా వస్తున్న ఆచారమని పెద్దవాళ్లు చెబుతారు. శ్రీరాముడు క్షత్రియుడని , క్షత్రియుల వివాహానికి మాంసాహారం తప్పనిసరిగా ఉంటుంది కదా అంటూ వితండవాదం వినిపిస్తారు. ఇప్పుడిప్పుడే గ్రామంలో కొందరు యువకులు శ్రీరామనవమి నాడు మాంసాహారం వండుకునే పద్ధతికి స్వస్తి చెప్పాలని గ్రామంలో అవగాహన కలిగిస్తున్నారు. ఈ సంవత్సరం శ్రీరామ నామినాడు గ్రామంలో విక్రయిస్తున్న చేపలు, మాంసం దుకాణాలను సర్పంచ్ రాఘవ నాయుడు ఆధ్వర్యంలో మూసివేయించడం కొసమెరుపు.

ఆర్టీసీ బస్సు కింద పడి మహిళ మృతి

విశాలాంధ్ర : దేవీపట్నం : ఆర్టీసీ బస్సు కింద పడి ఓ వృద్ధురాలు మృతి చెందింది. అడ్డతీగల మండలం తిమ్మాపురంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు అక్కడక్కడే మృతి చెందింది. తిమ్మాపురం గ్రామానికి చెందిన రాఘవమ్మ ఏలేశ్వరం నుండి వై.రామవరం వెళు తున్న ఆర్టీసీ బస్సు చక్రాల క్రింద పడి మృతి చెందింది. అడ్డతీగల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలు రాఘవమ్మ కు సంబంధించి తెలియాల్సి ఉంది.

87వార్డులో అంగరంగ వైభవంగా శ్రీరామ నవమి ఉత్సవాలు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : జివిఎంసి 87 వవార్డు కణితికాలనీ కళింగవీదిలో గల సీతారా మానుజయ ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో శ్రీ గణపతి, సాయినాథ్ సహిత, అభయ కోదండ రామాలయం ఆలయం లో శ్రీరామ నవమి లోకకళ్యాణంని ఘనంగా నిర్వ హిం చారు. ఉదయం నుంచి అభిషేకాలు, ప్రత్యేక పూజలను జరిపారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి భారీ అన్న సమారాధన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకట రామయ్య, తిప్పల గురుమూర్తి రెడ్డి, గాజువాక వైఎస్ఆర్సిపి తిప్పలు దేవన్ రెడ్డి, గాజువాక జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం, జిల్లా మహిళా వైఎస్ఆర్సిపి నాయకురాలు పేడాడ రమణకుమారి, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పైడా శ్రీనివాస్, రవి, వైజాగ్ ప్రొఫైల్స్ ప్రతినిధులతోపాటుగా ఆలయ కమిటీసభ్యులు ప్రగడ వేణు బాబు, ప్రగడ శంకరరావు , ప్రగడ శ్రీనివాస, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, బొద్ద గోవిందా, కె.వినారాయణ, పూడి శ్రీను, బుద్ద సన్యాసిరావు,బొడ్డ తాత, దాకా సత్తిబాబు,సన్యాసిరావు, ప్రగడ రాము, దాకా వరప్రసాద్, రాము, కొండలరావు శర్మ యశ్వంత్ శర్మ పూజా భక్తులు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర - చింతూరు : చింతూరులో గురువారం స్థానిక రామాలయంలో సీతారామ కళ్యాణాన్ని వైభవంగా కన్నుల పండువగా జరిపించారు. పేద పండితులు వలబోజుల రాకేష్ వర్మ, కైతోజు నరేష్, కీసర సంతోష్ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో శ్రీరామ కళ్యాణాన్ని జరిపించారు. ఈ కళ్యాణానికి సీత రాములవారికి, స్థానిక వ్యాపారులు జీడిపిక్కల రామారావు, గుల్లి గంగాధర్ కుమారుడు పోసి, పరాంకుషం మురళి అల్లుడు దంపతులు తదితరులు పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణాన్ని జరిపించారు. రామాలయంలో నిత్యం పూజలు జరిపే పూజారి దాసరి రవిశంకర్ ఆధ్వర్యంలో ఈ కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ కళ్యాణం తిల కించటానికి చుట్టుపక్కల గ్రామస్తులు వేలాదిమంది హాజరయ్యారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం, పానకం, ప్రసాదాలు దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో పంచిపెట్టారు.

ఆనందపురం : మండలంలో బంటుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న కీర్తిశేషులు ఆలయ ధర్మకర్త మీసాల వెంకటరావు నిర్మించిన రామాలయంలో సీతారాముల కళ్యాణం మంగళ వాయిద్యాలు తో వేద పండితులు సమక్షంలో సీతారాముల కళ్యాణం భక్తులు, గ్రామ ప్రజల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది భక్తులు యావన్మంది కళ్యాణానికి హాజరై సీతారాములు తీర్థప్రసాదాలు తీసుకున్నారు ఈ అన్నప్రసాద కార్యక్రమం కు సుమారు 3000 మంది భక్తులకు పైగా అన్న ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోన పైడిరాజు ,ఆలయ ఉత్సవ కమిటీ ,గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

గాజువాక సిటీ : శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్త గాజువాక బిసీ రోడ్డు శ్రీ సీతారామ ఆలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా జరిగింది. దేవాలయంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ సీతారామ కళ్యాణోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు.65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు పాత్రుడు తదితరులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ సీతారామ కళ్యాణాన్ని తిల కించారు. అలాగే కళ్యాణ మహోత్సవ వేడుకను తిలకించడానికి అశేష సంఖ్యలో వేలాదిగా భక్తులు తరలిరావడంతో శ్రీ సీతారామ ఆలయ ప్రాంగణం భక్తజనసంద్రంతో కిటకిటలాడి శ్రీ రామ నామ స్మరణతో మార్మోగింది. కళ్యాణానికి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ అనంతరం అన్న ప్రసాదాన్ని ఆలయ నిర్వాహకులు అందించారు.

దేవరాపల్లి : మండలంలో తారువ గ్రామంలోని రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా గురువారం నిర్వహించారు.అలాగే మండలంలో అన్ని గ్రామాల్లో సీతారాముల కల్యాణ వైభోగ వేడుకలు కన్నుల పండుగగా, ఆకర్షణీయంగా నిర్వహించుకున్నారు.రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు స్వగ్రామం తారువ కావడంతో కల్యాణ వేడుక ఏర్పాట్లను గ్రామ పెద్దలు,యువతతో కలిసి ఉదయం నుండి ఆయనే స్వయంగా దగ్గరుండి కళ్యాణవేడుకల్లో పాల్గొని, కళ్యాణం జరిగిన అనంతరం అన్న సంతర్పణలో పాల్గొని భక్తులకు అసౌకర్యం కలుగకుండా వేడుక జరిపించారు.ఈ వేడుకలో మంత్రి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు. అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్ సిపి మహిళా అధ్యక్షురాలు అనురాధ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : శ్రీరామనవమి వేడుకలు మండలంలోని వివిధ గ్రామాలలో అంగరంగ వైభవంగా జరిగాయి. మండల కేంద్రంలోని రామాలయం వద్ద, అదే విధంగా చౌడు పల్లి, కిటుముల, గొంది పాకల పంచాయతీ కేంద్రాల లోనూ, బయలు కించంగి పెద్ద వీధి, పెద్ద బరడ పంచాయతీ కృష్ణాపురం, కొత్తపాలెం పంచాయతీ భీమసింగి, కిన్నెర్ల గ్రామాల లోనూ శ్రీరామనవమి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. బయలు కించంగి గ్రామంలో నిర్వహించిన వేడుకలలో విశిష్ట ఇన్సూరెన్స్ బ్రోకింగ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ గొట్టిముక్కల మోహన్ వంశీ సతీ సమేతంగా విచ్చేసి వేడుకలలో ప్రత్యేక ఆకర్షితులుగా నిలిచారు. శ్రీరామనవమి వేడుకల సందర్భంగా రామాలయం ఉన్న ప్రతి గ్రామంలో వేడుకలు ఘనంగా నిర్వహించడంతోపాటు సాంప్రదాయ నృత్యం ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో వందలాదిమంది భక్తులు పాల్గొని శ్రీరామ నామ జపంతో ఆలయాల వద్ద హోరెత్తించారు.

వి.ఆర్.పురం : రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో శబరి గోదావరి నదుల సంఘం సమీప ప్రదేశంలో గుట్టపై వెలసియున్న శ్రీ సుందర సీతారామ చంద్ర స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం గురువారం కన్నుల పండుగగా నిర్వహించారు ఉదయము నుండే స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించేందుకు భక్తులు బారులు తీరారు ఉదయం 11 గంటలకు సీతారామచంద్ర స్వాములవారి ఉత్సవ విగ్రహాలను గుట్టపై గుడి నుండి మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకుని వచ్చి గ్రామం మధ్యలో ఉన్నటువంటి కళ్యాణ మండపంలో సీతారామ స్వామి వారిని ఆసీనులను చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు పురుషోత్త మాచార్యులు వేద పండితుల మంత్రోచరణలతో భక్తజన సందోహం మధ్య రామనామ స్మరణలతో స్వామివారి తిరు కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు స్వచ్ఛంద సంస్థలు వివిధ పార్టీల నాయకులు భక్తజనులు పాల్గొన్నారు.

పాయకరావుపేట రూరల్ : శ్రీరామనవమి పర్వదినాన్ని మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ఆలయాలను సర్వాంగ సుందరంగా అలం కరించారు. స్వామి వారి కళ్యాణం తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు విచ్చేసారు. ఆలయాల వద్ద పానకం, వడపప్పు పంపిణీ చేశారు. మండలంలోని మంగవరం గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి.

హుకుంపేట : మండలంలోని శివాలయాలు వద్ద భక్తులు ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు గురువారం జరుపుకో న్నారు హుకుంపేట, శివాలయం, అడుమండల, సుకూరు, బిర్సింగ్, మఠం, కొంతెలి గ్రామలకు చెందిన దేవలయలు వద్ద అలాగే గడుగుప ల్లి గ్రామంలోని

భారీ సంఖ్యలో స్థాని క సర్పంచ్ సత్యవతి మాజీ జెడ్పి సభ్యురాలు సాగరి వసంతకుమారి సమక్షంలో భక్తులు ప్రత్యేపూజలు చేసి నూతయువ దంపతులు మరి యు దంపతులకు సీతారామ కళ్యా ణం వేదపం డితులతో నిర్వహించారు. వచ్చిన భక్తులకు అన్నసంతర్ప ణ కూడా నిర్వహించారు.ఈ కళ్యా ణం వేడుకలు గడుగుపల్లిలో ప్రతి ఏడాదికూడాను నిర్వహించటంతో భకు లు మరింత ఆశక్తితో హజరు అవుతున్నమని ఆనందం వ్యక్తం చేశారు ఈకార్యమం విజయవంతం చేయుటకు గ్రామ కమిటి సభ్యులు సాగరి సుబ్బారావు అత్యుయ చంటి. బాలు ఉద్యోగులు తదితరులు పాల్గోన్నారు.

అనంతగిరి : మండల కేంద్రమైన అనంతగిరిలో ఘనంగా శ్రీరామ మహోత్సవాలు జరిగాయి సీతారామ కళ్యాణ మహోత్సవం సంద ర్భంగా గురువారం నాడు వాడవాడలా ఘనంగా జరుపుకుంటారు అందులో భాగంగా అనంతగిరిలో సీతారామ కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో కళ్యాణం ఉత్సవం కు పాల్గొన్నారు అనంతగిరి తో పాటు మండలంలో తేడా కాశీపట్నం భీమవరం గ్రామాలలో ఉన్న సీతారాముల ఆలయం వద్ద కల్యాణోత్సవాలు నిర్వహించారు. అలాగే రామాలయం వద్ద అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించి ప్రతి ఒక్క భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు అదేవిధంగా సాయంత్రం పురవీధుల్లో సీతారాము లక్ష్మణుల విగ్రహాలతో గ్రామాలు చల్లగా ఉండాలని భక్తిశ్రద్ధలతో ఊరేగింపు కార్యక్రమం ఆయా కమిటీ సభ్యులు నిర్వహించారు.

యస్. రాయవరం : మండలంలో పలు గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు వైభవంగా జరిగాయి. యస్. రాయవరం, కొత్త పోలవరం, సైతారుపేట తదితర గ్రామాల్లో స్వామి వారి విగ్రహాలను ఊరేగించారు. ఈ కార్యక్రమాల్లో నల్లపరాజు వెంకటరాజు, రావి రమణ బాబు తదితరులు పాల్గొన్నారు.

జీ20 సదస్సు పేరిట జీవీఎంసీ అధికారుల '420' పనులు

ఖర్చయిన 150 కోట్ల రూపాయల్లో సగానికి పైగా అవినీతే...

ఈ మూడు రోజుల ముచ్చట కోసం తోపుడు బండ్లు, చిరు వ్యాపారు లకు పస్తులు..

మీటర్ విస్తీర్ణం లో 400 రూపాయల ఖర్చు తో అయ్యే సాధారణ పెయింటింగ్ కు లక్షన్నర బిల్లు...

జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : అత్యంత ప్రతిష్టాత్మక జీ 20 సదస్సు పేరిట మహావిశాఖ నగరపాలక సంస్థ అధికారులు కోట్ల రూపాయల ప్రజాధనాన్ని పెద్ద ఎత్తున దుర్వినియోగం చేశారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆరోపించారు. ఈ మేరకు గురువారం మధ్యాహ్నం తెన్నేటి పార్క్ సమీపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాధారణంగా 10 రూపాయల ఖర్చు అయ్యే పనిని వెయ్యి రూపాయల పనిగా చూపించి షార్ట్ టెండర్ లో పేరిట కోట్ల దుర్వినియోగానికి పాల్పడ్డారని తెలిపారు. గతంలో వేసిన రోడ్డు లోనే కొత్త గా వేసి నట్టు ,గతంలో పూసిన రంగుల పైన తిరిగి రంగులు పూసి నట్టు చూపి కోట్ల రూపాయలను కొల్లగొట్టారు. సదస్సు పేరిట మొత్తం విశాఖ నగరాన్ని మౌలిక సదుపాయాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు వచ్చిన అవకాశాన్ని జీవీఎంసీ పాలక పెద్దలు, అధికారులు దుర్వినియోగం చేశారు. పనుల్ని కేవలం జాతీయ రహదారికి బీచ్ రోడ్డుకే పరిమితం చేశారు. హడావుడి పనుల పేరిట టెండర్ నిబంధనలను పాటించకుండా, ఎటువంటి ఆడిట్ లేకుండా కోట్ల రూపాయలను కొల్లగొట్టారు. జీవీఎంసీ అధికారులు దుర్వినియోగానికి బీచ్ రోడ్ లో తెన్నేటి పార్క్, సీత కొండల దగ్గర జరిగిన పెయింటింగ్ పనులు చిన్న ఉదాహరణ. ఈ రెండు చోట్ల సాధారణ పెయింటింగ్ పనులకు 30 లక్షల రూపాయలతో టెండర్ పిలిచిన అధికారులు నిజానికి అక్కడ రెండు లక్షల రూపాయల పనులే చేశారు. నగరంలో మిగిలిన ప్రాంతాల్లో పెయింటింగ్ కు మీటర్కు 500 రూపాయలు ఖర్చు చేస్తున్న జీవీఎంసీ, తెన్నేటి పార్కు వద్ద సాధారణ పెయింటింగ్ పనులకు మీటర్కు లక్షన్నర వెచ్చించింది. పులి తల ,రెక్కలు విప్పిన గద్ద సింహం తల వంటి చిన్న సాధారణ బొమ్మలు వేసేందుకు తెన్నేటి పార్క్ దగ్గర 12.30 లక్షల ఖర్చు చేయడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. కేవలం 8 చిన్న చిన్న బొమ్మలకు 12 లక్షలు వెచ్చించారంటే జీవీఎంసీలో అవినీతి జీ 20 పేరిట ఎంత భారీగా జరిగిందో ఊహించవచ్చు. పదివేల రూపాయలతో పది పెయింట్ డబ్బాలు కొనిచ్చి ఏదైనా పాఠశాల విద్యార్థులకు పెయింటింగ్ పోటీలు పెడితే ఇక్కడ అంతకంటే అద్భుతమైన చిత్రాల వచ్చేవి. అందుకు విరుద్ధంగా కేవలం లక్షల రూపాయలను తినేయాలని తలంపుతో మసిపూసి మారేడు కాయను చేశారు. ఒక్కో సింహం, పులి తల పెయింటింగ్ ఖర్చు లక్షన్నర అంటే పేరు మోసిన పెయింటర్ లే ఆశ్చర్యపోతున్నారు. పక్కనే ఉన్న సీతకొండ దగ్గర వేసిన ఐదు బొమ్మల ఖరీదు 16 లక్షల రూపాయలు అంటే ఎవరికైనా ఆశ్చర్యం వేయకమానదు. ఎటువంటి సృజనాత్మకత లేని మామూలు పెయింట్తో వేసే సాధారణ బొమ్మలకు ఇంత వెచ్చించటం జీవీఎంసీ అధికారుల అత్యాశకు ,అవినీతికి నిదర్శనం. జీవీఎంసీ పాలక పక్షపెద్దలు కూడా ఈ పనులను సమీక్షించకుండా గుడ్డిగా ఆమోదించేసి తమ వంతు వాటాలతో నగరానికి తీరని ద్రోహం చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించి మహావిశాఖ నగరపాలక సంస్థ, ఏపీ అర్బన్ గ్రీన్ సంస్థల ద్వారా చేసిన 150 కోట్ల రూపాయల ఖర్చు పై క్షుణ్ణంగా సమీక్ష జరపాలి. ఈ పనులన్నింటిపైన నిశితంగా థర్డ్ పార్టీ ఆడిట్ నిర్వహించి అవినీతి అక్రమాలను వెలికి తీయాలి. బాధ్యులైన అధికారులపై పరంగా చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో విశాఖ నగర పాలక సంస్థ పాలకవర్గం అధికారుల కారణంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెడ్డ పేరు వచ్చే ప్రమాదం ఉంది. జీ20 సదస్సు జరుగుతుందని ముందు తెలిసినా చివరి నిమిషం వరకు స్పందించకుండా షార్ట్ టెండర్ల పేరిట కోట్ల రూపాయల నిధులు దుర్వినియోగం చేసిన వారందరి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. నగరపాలక సంస్థ ద్వారా 150 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసి జి 20 సదస్సుకు మేయర్ ను ఆహ్వానించకపోవడం మరో దారుణం. నగరపాలక సంస్థ నిధులు, నగరపాలక సంస్థ అధికారుల సేవలను వినియోగించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం గతంలో జరిగిన పెట్టుబడుల సదస్సు, ఇప్పుడు జరుగుతున్న జీ20 సదస్సులో మేయర్ కు ఆహ్వానం నిరాకరించి అవమానించడం గర్హనీయం. మార్చిలో జరిగిన పెట్టుబడుల సదస్సు, ఇప్పుడు జరుగుతున్న జీ20 సదస్సు ల పేరిట విశాఖ నగరపాలక సంస్థ, విశాఖపట్నం అభివృద్ధి సంస్థ, ఏపీ అర్బన్ గ్రీన్ ద్వారా చేసిన ఖర్చులు, పూర్తయిన పనులపై వారం రోజుల్లో శ్వేత పత్రం విడుదల చేయాలి. మొత్తం వివరాలను ప్రజల ముందు ఉంచాలి, లేనిపక్షంలో ప్రజా పోరాటానికి న్యాయ పోరాటానికి సిద్ధమని తెలియజేస్తున్నాం. ఈ సమావేశంలో జనసేన నాయకులు పెసల శ్రీను, బి రవికుమార్, చిన్నబాబు, రూప, పీతల రాజు పాల్గొన్నారు.

ఆదివాసి సంప్రదాయ పర్వదినం ఇటుకల పండగ

ప్రారంభమైన తాచేరు సందడి

విశాలాంధ్ర - చింతపల్లి : తరతరాల గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలకు పెట్టింది పేరుగా ఆదివాసి గిరిజన గ్రామాలలో ప్రతి ఏటా జరిగే ముఖ్యమైన పండగ ఇటుకల పండగ. ప్రస్తుతం గిరి గ్రామాలలో ఈ పండగ సందడి ప్రారంభమైంది. గిరి గ్రామాలలో ప్రతి ఏటా వేర్వేరు సమయాలలో వారం రోజులపాటు నిర్వహించే ఈ పండుగ సందడితో గ్రామాలలోని మగవారు వేటకు వెళ్లి అటవీ జంతువులను వేటాడడం మహిళలు గ్రామాల సమీపంలో ప్రధాన రహదారులకు అడ్డంగా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తాచేరు పేరిట చిల్లర వసూలు చేయడం ఈ పండగ యొక్క ముఖ్య ఉద్దేశం. పండగలో భాగంగా మహిళల కోసం గ్రామంలోని పురుషులంతా వెదురు కర్రలతో ఉయ్యాల తయారు చేయడం, తయారుచేసిన ఉయ్యాలలో మహిళలు ఊగడం అదే రోజున పురుషులంతా మహిళలకు ప్రేమ విందు ఇవ్వడం మరుసటి రోజు గ్రామ సమీపంలో మొదటగా కోడి గుడ్డును కొట్టి వేటను ప్రారంభిస్తారు తరువాత పూర్వీకుల ఆచారం ప్రకారం మూడు రోజులపాటు చిన్న పెద్ద తేడా లేకుండా పురుషులందరూ అడవికి వేటకు వెళ్తారు. పురుషులు వేట నుంచి వచ్చేంతవరకు గ్రామంలోని మహిళలు సమీపంలో రహదారులకు అడ్డంగా వెదురు కర్రలతో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తాచేరు పేరుతో వాహనాలను అడ్డుకుంటూ గిరిజన సంప్రదాయ పాటలు పాడుతూ అటుగా వచ్చిన వాహనదారులు పాదాచారులపై రంగు నీళ్లు చల్లుతూ సందడి చేస్తారు వారి నుంచి చిల్లర వసూలు చేస్తారు ఇక అడవిలో వేటకు వెళ్ళిన పురుషులంతా అడవిలో జంతువులు గాని, పక్షులను గాని వేటాడి వాటితో గ్రామంలోకి వస్తారు ఎవరైనా వేటాడకుండా ఒట్టి చేతులతో తిరిగి వస్తే మహిళలంతా వారి నుంచి జరిమానా వసూలు చేస్తారు. ఈ ఏడాది వ్యవసాయం బాగుండాలని మంచిగా పంటలు పండాలని ఇంటింటి నుంచి అన్ని రకాల విత్తనాలను గ్రామ దేవత వద్దకు తీసుకువచ్చి పూజలు చేస్తారు కొన్ని విత్తనాలు గ్రామ దేవతకు సమర్పించి పూజ తర్వాత మిగిలిన విత్తనాలు తమ తమ ఇళ్లకు తీసుకువెళ్తారు గ్రామ దేవతకు మొక్కులు చేసిన విత్తనాలతో వ్యవసాయం ప్రారంభిస్తే పంటలు బాగా పండుతాయి అని గిరిజనులు బలంగా నమ్ముతారు వసూలు చేసిన డబ్బులతో సమిష్టిగా విందు చేసుకుంటారు.

వైభావంగా రాములోరి కళ్యాణం

విశాలాంధ్ర - ఎటపాక : మండలోని గౌరీదేవి పేట, నెల్లిపాక, పురుషోత్తం పట్నం లో రాములోరి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. తలగాని బ్రహ్మం కుటుంబ సభ్యులు ఆనాతి గా వస్తున్నా తలగాని లోకేష్, రవికుమార్, జగన్నాధం ఆధ్వర్యంలో ని గౌరీదేవి పేట లోని రామ మందిరం లో ముందుగా సీతమ్మ, రాములోరి విగ్రహాలను మండపంలోకి తీసుకొచ్చారు. ముందుగా పూజ కార్యక్రమం చేపట్టారు. స్వామి వారికి సొసైటీ చైర్మన్ ఆకుల పెద్దోడు (రామారావు) దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆచార్య పండితులు కళ్యాణ తంతు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

కేజీబీవీలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - చోడవరం : కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో 6,11వ తరగతిలో ప్రవేశాల కోసం ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని బుచ్చయ్య పేట(వడ్డాది) కస్తూరిబా. ప్రత్యేక అధికారి కోసూరి అన్నపూర్ణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 2023 - 24 విద్యా సంవత్సరం లో 6, 11 తరగతులు చదువుటకు ఈ నెల 27 నుంచి ఏప్రిల్ 20 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. అనాధలు, బడి బయట పిల్లలు, బడి మానేసిన వారు, పేద, ఎస్సీఎస్టీ, బీసీ, మైనారిటీ, బిపిఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను మాత్రమే పరిగణనలోకి తీసుకోబడతాయన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు పాఠశాల నోటీసు బోర్డులో నేరుగా చూడవచ్చని తెలియజేసారు.

శ్రీరాముని జీవితం మానవాళికి ఆదర్శప్రాయం : శరగడం

విశాలాంధ్ర - పెందుర్తి : శ్రీరాముని జీవితం మానవాళికి ఆదర్శప్రాయమని, ఆయన అడుగుజాడల్లో అందరూ నడవాలని మాజీ కార్పొరేటర్, సీనియర్ రాజకీయనాయకులు శరగడం చిన అప్పలనాయుడు పేర్కొన్నారు. జీవీఎంసీ 96వ వార్డు పరిధిలోని పెందుర్తి పాత ఊరు, బీసీ కాలనీ, పార్వతి నగర్, సత్తివానిపాలెం తదితర చోట్ల జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భక్తులతో కలిసి శ్రీరాముని కళ్యాణం జరిపించారు. ఆయా సందర్భాల్లో శరగడం మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థకు దిక్సూచి శ్రీరాముని జీవితమని ఆయన అడుగుజాడల్లో నడిస్తే ప్రతి కుటుంబం సంతోషదాయకమౌతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు వేగి శ్రీనివాసరావు, లాలం అప్పలనాయుడు, శరగడం రామకృష్ణ, ఎస్.ఎం.నాయుడు, శరగడం బుజ్జి, మల్ల శ్రీను, దొడ్డి నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సీతారాములోరి కళ్యాణ వేడుకలు

విశాలాంధ్ర - రాంబిల్లి : మండలంలో పలు గ్రామాల్లో గురువారం నాడు రామా లయాలలో భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పంచదార్ల గ్రామంలో శిష్టా మాజీ ఎంపీపీ వసంతవాడ లక్ష్మీ నాగరత్నం, వెంకటేశ్వర రావు(దిన్ బాబు) దంపతులు పాల్గొని కళ్యాణాన్ని జరిపించారు. పలు గ్రామాల్లో జరిగిన ఈ కళ్యాణ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని సీతా రామ స్వామి వారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

పెదగంట్యాడ : పెదగంట్యాడ రామాలయం లో భక్త జనుల మధ్యలో ఘనముగా శ్రీరామనవమి వేడుకలు నిర్వహిస్తారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ. భారతదేశంలో ఎక్కువగా శ్రీరామునిని ఆదర్శమూర్తిగా కొలుస్తారు. శ్రీరామనవమి వాడ వాడలో అందరూ ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ రాష్ట్ర ప్రజలపై శ్రీరామరక్ష ఉండాలని ఆ శ్రీరాముడిని ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకుంటున్నాను. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వడపప్పు, పానకము పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహేష్ రెడ్డి, అప్పలరెడ్డి, పులి రమణ రెడ్డి, పులి రాము, మరియు పెంటమాంబ కమిటీ సభ్యులు మరియు యుత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఐసీఐసీఐ ప్రు గోల్డ్ను విడుదల

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఇప్పుడు ఐసిఐసిఐ ప్రు గోల్డ్ను విడుదల చేసింది. వినూత్నమైన, దీర్ఘకాలిక పొదుపు పథకమిది. వినియోగదారులు తమ వైవిధ్యమైన ఆర్థికావసరాలను అందుకునేందుకు తోడ్పడే రీతిలో అదనపు ఆదాయాన్ని సృష్టించేలా దీనిని తీర్చిదిద్దారు. జీవితాంతం ఖచ్చితంగా ఆదాయం పొందే అవకాశంతో పాటుగా ఈ పథకం లోని జీవిత భీమా కవరేజీ కుటుంబానికి ఆర్థిక భద్రతను సైతం అందిస్తుంది. వినియోగదారుల వైవిధ్యమైన అవసరాలను తీర్చేరీతిలో ఐసిఐసిఐ ప్రు గోల్డ్ మూడు వేరియంట్లలో లభ్యమవుతుంది. అవి ఇమీడియట్ ఇన్కమ్, ఇమీడియట్ ఇన్కమ్ విత్ బూస్టర్ మరియు డిఫర్డ్ ఇన్కమ్. ఇమీడియట్ ఇన్కమ్ వేరియంట్ ఎంచుకున్న వినియోగదారులు, పాలసీ జారీ చేసిన 30వ రోజుల తరువాత నుంచి ఆదాయం పొందే అవకాశం ఉంది. జీవితకాలం పాటు అదనపు ఆదాయాన్ని సృష్టించుకునేందుకు ఇది వీలు కల్పిస్తుంది. ఇమీడియట్ ఇన్కమ్ విత్ బూస్టర్ వేరియంట్ కొనుగోలు చేసిన వినియోగదారులు అదనపు గ్యారెంటీడ్ ఆదాయాన్ని ప్రతి ఐదవ పాలసీ సంవత్సరంలో తమ జీవితకాలపు ఆదాయంతో పాటుగా పొందగలరు.

క్రికెట్ టోర్నీని ప్రారంభించిన ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర - పాడేరు : శ్రీశ్రీశ్రీ అమ్మవారి జాతర మహెూత్సవం సందర్భంగా 35వ. క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించి.అందరిని శుభాభి అభినందనలు తెలియ పరిచిన శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ మెడికల్ కౌశల్ మెంబర్ డాక్టర్ నర్సింగ్ రావు, ట్రైకర్ చైర్మన్. శతక బుల్లి బాబు, సర్పంచ్. కొట్టగుల్లి ఉషారాణి, ఆలయ కమిటీ కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు, కొట్టగుల్లి సుబ్బారావు ఉత్సవ కమిటీ అధ్యక్షులు పిన్నయ్య దొర.కార్యదర్శి కొండబాబు, సభ్యులు సింహాచలం, రాంబాబు, మంగళం దొర. జిల్లా కాల్చరర్ అధ్యక్షులు దిలీప్. వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దుప్పితూరులో హెరిటేజ్ పాల సేకరణ కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - అచ్యుతాపురం : దుప్పితూరు గ్రామంలో హెరిటేజ్ డెయిరీ నూతన పాల సేకరణ కేంద్రం మేనేజర్ కూంద్రపు శేష చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన రైతులందరితో మాట్లాడుతూ పాడి పశు వులకు కృత్రిమ గర్భధారణ 50 రూపాయలకు అదే విధంగా ఆడపెయ్య పుట్టుటకు 500 రూపాయలకు కృత్రిమ గర్భధారణ రైతులకు అందిస్తామన్నారు. హెరిటేజ్ డెయిరీ కి పాలు సరఫరా చేస్తున్న ప్రతి గ్రామములో పశువులకు కృత్రిమ గర్భధారణ అందరికీ అందుబాటులో ఉంటాయని తెలిపారు. హెరిటేజ్ డెయిరీ జిల్లాలో అన్ని డెయిరీలు కంటే ఎక్కువ రేటు చెల్లిస్తుందని, అదేవిధంగా హెరిటేజ్ డెయిరీ కి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతు ప్రమాదపు శాత్తు మృతి చెందితే రెండు లక్షలు, సహజ మరణానికి 50,000 రూపాయలు హెరిటేజ్ డెయిరీ కుటుంబం నామినికి అందజేస్తుందని తెలిపారు. గ్రామంలో హెరిటేజ్ డెయిరీ రావడం అందరికీ సంతోషంగా ఉందని రైతులు తెలిపారు. ఈ కార్య క్రమంలో పాడి రైతులు శంకర్ రావు, కాసుబాబు, రాంబాబు, నానాజీ, చిరంజీవి, సత్యనారాయణ పాల్గొన్నారు.

స్వతంత్రనగర్లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

విశలాంధ్ర - కొమ్మది : జీవీఎంసీ 5,7,వార్డుల పరిధి స్వతంత్రనగర్ లో కొలువుతీరి ఉన్న శ్రీ షిరిడి సాయి పంచాయతన ఆలయంలో.. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు గురు వారం ఘనంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు అధికార్ల కాళిదాసు అధ్యక్షతన శ్రీరామనవమిని పురస్కరించుకుని శ్రీ సీతారాముల కళ్యాణం, పట్టాభిషేక కార్యక్రమాలు సంప్రదాయ బద్ధంగా కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామి దర్శనానికి భక్తులు బారులు తీశారు. అధిక సంఖ్యలో భక్తులు ఈకార్యక్రమాలలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ...గౌరవ సలహాదారులు సునీల్ కుమార్ పోలిమాటి, అధ్యక్షులు ఉగ్గిన నాగరాజు,ఉపాధ్యక్షులు కరకాని ఈశ్వరరావు, కోషాధికారి జీలకర్ర గణేష్, లోలుగురమేష్ నాయుడు, సహాయ కార్యదర్శి శివప్రసాద్, ఉపకోషాధికారి దత్తిహరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

జగదభిరాముడు .. లోకాభిరాముడు.. శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణం అంగరంగవైభవంగా జరిగింది. మధురవాడ టైలర్స్ కాలనీలో వేంచేసి యున్న శ్రీ విజయదుర్గా దేవి అమ్మవారి ఆలయ ఆవరణలో శ్రీరామ నవమి వేడుకలు అశేష భక్తజన కోటి జయజయ ధ్వానాల మధ్య సంప్రదాయబద్ధంగా జరిగాయి. శ్రీరామచంద్రుడు, సీతమ్మ తల్లిని మనువాడిన ఘట్టాన్ని తిలకించి.. భక్తులు పుల కించారు. స్థానిక 14 గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు సీతారాముల కల్యాణ వైభోగాన్ని కనులార చూసి పరవశించారు. జై శ్రీరామ్.. జై శ్రీరామ్.. అంటూ భక్తులు పారవశ్యం.. వేద పండితుల మంత్రోచ్ఛారణలు.. కల్యాణ తంతును ఆద్యంతం వర్ణిస్తూ పండితుల ప్రసంగాలు.. మంగళ వాయిద్యాలతో శ్రీ విజయదుర్గా దేవి అమ్మవారి ఆలయ ఆవరణం వైకుంఠాన్ని తలపించింది.ఆలయ ధర్మకర్త బంగారు లక్ష్మీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీకాంత్ శర్మ పర్యవేక్షణలో జరిగిన సీతారాముల కల్యాణోత్సవంలో వడపప్పు ,పానకం పంపిణీతో పాటుగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ దర్మకర్త మండలి సభ్యులు బంగారు ప్రకాష్, తెంటు అజయ్ కుమార్,తెంటు మాధవి తదితరులు పాల్గొన్నారు.

మన్నెం బంద్ విజయవంతం చేయాలని బైక్ ర్యాలీ

విశాలాంధ్ర - ఎటపాక : గిరిజనేతర కులాలైన బోయ వాల్మీకి లను ఎస్టీ జాబితాలో చేర్చడం కోసం ఈ నెల 24 అసెంబ్లీలో తీర్మానించడం జరిగింది. తీవ్రంగా వ్యతిరేకస్తున్న ఆదివాసి సమాజం ఆదివాసి జేఏసీ ద్వారా ఈనెల 31న మన్నెంబందుకు పిలుపునిచ్చారు. శ్రీ రామ నవమి పండుగను కూడా కాదని, మన్నెంబందిని విజయవంతం చేయాలని కోరుతూ ఎటపాక మండల ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో కన్వీనర్ కాక రాజు నేతృత్వంలో గ్రామ గ్రామాలను చైతన్య పరుస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా పిచికలపాడు కన్నయ్య గూడెం గ్రామ పంచాయతీల జేఏసీ ప్రతినిధులు ఆయా పంచాయతీల గ్రామాలను చైతన్య పరుస్తూ ఎటపాక మేడివాయి గ్రామాల మీదుగా దమ్మక్కగూడెం చేరుకున్నారు. కొత్తూరు నారాయణపురం, గొల్లగట్ట కొండపల్లి, తాటాకులగూడెం, పాండురంగాపురం, చోడవరం మీదుగా నెల్లిపాక చేరుకున్నారు. మరో బృందం మురుమూరు గన్నవరం తోటపల్లి మీదుగా నెల్లిపాక చేరుకున్నారు. అనంతరం నెల్లిపాక నుండి నల్లకుంట, రాంగోపాల్ పురం, బాసవాగు, బండ్లురు మీదుగా లక్ష్మీపురం వరకు సుమారు 100 మోటార్ బైక్ లతో భారీ ర్యాలీ నిర్వహించి ఆదివాసి గ్రామాలను చైతన్య పరుస్తూ రేపటి బందును విజయవంతం చేయాలని పిలుపునియ్యడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుల కోసం శ్రీను మాట్లాడుతూ.. వివిధ రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం, ఆదివాసీల రిజర్వేషన్లను సంపదను హక్కులను గిరిజనేతర కుర్రాళ్లకు దోచిపెట్టడం కోసం గిరిజనేతర కులాలైన బోయ వాల్మీకి కులాలకు ఎస్టీ ముసుగు తొడిగేందుకు అక్రమంగా ఎస్టీ జాబితాలో చేర్చేందుకు అసెంబ్లీలో తీర్మానించడం జరిగిందని, ఈ తీర్మానాన్ని ప్రభుత్వం బేషరతుగా రద్దు చేయకుంటే ఎంతటి ఉద్యమానికైనా ఆదివాసి సమాజం సిద్ధమని హెచ్చరించారు. ఆదివాసీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనేతర సమాజం వ్యాపారాలు కూడా రేపటి మన్నెం బంద్ కి సహకరించి విజయవంతం చేయాలని కోరారు. అలానే ప్రతి ఆదివాసి రేపటి మన్నెంబందులో పాల్గొని ప్రభుత్వాల ఆదివాసి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బంధిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ సమన్వయకర్త మడివి నెహ్రూ, సీనియర్ నాయకులు బంగారు వెంకటేశ్వర్లు, ఏటిఏ సీనియర్ నాయకులు తాటి సీతారాములు, ఏపీ ప్రధాన కార్యదర్శి కారం ధారయ్య, ఏ ఎస్పీ నాయకులు పూనం చిన్న వీరభద్రం, ఏవిఎస్పీ జిల్లా అధ్యక్షులు కుంజా శ్రీను, ఏ టీ ఏ జిల్లా నాయకులు నూప అనిల్, గిరిజన సమాఖ్య మండల నాయకులు వాసం రాము, కల్లూరి కామేష్, పొడియం హరిబాబు, గొంది నరేంద్ర కుమార్, చిచ్చడి రామారావు, ఆదివాసీ ఎటపాక మండల జేఏసీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

మార్మోగిన రామ నామం

విశాలాంధ్ర - చోడవరం : చోడవరం అన్న వరం వీధి, ఎడ్లవీది, గోవాడ, లక్ష్మీపురం, దామునాపల్లి, ఆర్టీసి కాంప్లెక్స్ తదితర అన్ని రామాలయాలు, ఆంజనేయ స్వామి దేవాలయాల్లో గురువారం శ్రీరామ నవమి పర్వదినం పురస్కరించుకుని సీతారామ కళ్యాణం వైభవంగా నిర్వహించారు. వేకువజాము నుండే భక్తులచే సీతారాములకు ప్రత్యేక పూజలు, పంచామృత అబిషేకములు జరిపించారు. గోవాడ లోను, అన్నవరం వీధి లోను ఆలయ కమిటీలు ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన లను స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మ శ్రీ చేతుల మీదుగా ప్రారంభించారు. పలు చోట్ల సీతారాములు సారె, పట్టువస్త్రాలు సమర్పించారు. వేద మంత్రాలతో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగాయి. చోడవరం, చుటు ప్రక్కల పల్లె గ్రామాలు రామనామం తో మారు మ్రోగాయి. ఈ కార్యక్రమంలో దామునాపల్లి సర్పంచ్ బలిరెడ్డి వసుంధర నాగేశ్వరరావు, పాతాళం కామరాజు, బలిరెడ్డి సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

కొత్త బల్లుగుడలో బినామీ పేరుతో భారీ లాడ్జి నిర్మాణం

మామూళ్ల మత్తులో అధికార యంత్రాంగం మండిపడుతున్న గిరిజనం

విశాలాంధ్ర - అరకులోయ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ కేంద్రం అరకులోయ మండలం కొత్తబల్లుగుడ బాలికల ఆశ్రమ పాఠశాల అతి సమీపంలో బినామీపేరుతో భారీ హెూటల్ నిర్మాణం జరుగుతుంది. అరకులోయ విశాఖ ప్రధాన రహదారికి ఆనుకొని ఓపెద్ద లాడ్జి నిర్మాణం జరుగుతున్న అధికారులు ఎందుకు మౌనంగా ఉండి పోతున్నారో అర్ధం కావడం లేదని గిరిజనులు మండిపడుతున్నారు. స్థానిక గిరిజన సంక్షేమం బాలికల ఆశ్రమ పాఠశాలకు ఎదురుగా గత ఆరు నెలలుగా భారీ లాడ్జి నిర్మాణం జరుగుతుంది. గిరిజనుడు పేరుతో ఉన్న భూమిని కొంతమంది గిరిజనేతరులు కొనుగోలు చేసి భాగస్వామ్యంగా ఏర్పడి గిరిజనుడిని పెట్టుకుని భారీ హెూటల్ నిర్మాణం చేపడుతున్నారు. వాస్తవానికి ఏజెన్సీ ప్రాంత చట్టాల ప్రకారం భారీ నిర్మాణాలు పెద్దపెద్ద భవంతులు హెూటల్స్ నిర్మాణాలు జరగకూడదు. అయితే గిరిజన చట్టాలు చుట్టాలుగా మార్చుకుని కొంతమంది గిరిజనేతరులు బినామీలను అడ్డం పెట్టుకొని భారీ లాడ్జి నిర్మాణం చేపడుతున్నారు. చట్టం నుండి తప్పించుకోవడం కోసం నామమాత్రంగా గిరిజనుడి పేరును ఉపయోగించుకుంటూ గిరిజనేతరులు లాడ్జి యజమానులు కొనసాగుతూ కోట్లకు పడగలెత్తుతారు. దీనివలన గిరిజనేతరులు బడాబాబులుగా మారుతుండగా బినామీలు జీత కూలీలుగా ఉండిపోతున్నారు. బడాబాబులు ఎదుగుతూ బినామి గిరిజనులను ఒదిగి ఉండేలా చూసుకుంటున్నారు. ఉన్నత అధికారులు పట్టించుకోకపోవడం స్థానికంగా ఉంటున్న పలు శాఖల అధికారులు మామూలుకు లొంగి పోతుండడం వలన పర్యాటక కేంద్రం అరకులోయలో భారీ లాడ్జి నిర్మాణ పనులు యథేచ్ఛగా కొనసాగుతూనే ఉన్నాయి. ప్రధాన రహదారిలో బాలికల ఆశ్రమ పాఠశాల కు ఎదురుగా లాడ్జి నిర్మాణంపై పలువురు గిరిజనులు అధికారులకు ఫిర్యాదు చేయడం కూడా తెలుస్తోంది. గిరిజన చట్టాలు ఎన్ని ఉన్నప్పటికీ ఆచట్టాలను చుట్టాలుగా మార్చుకుని సమర్ధత ఉండి అధికారులను కొనుగోలు చేయగలిగితే ఇటువంటి భారీ నిర్మాణాలు చేపట్టవచ్చు అనేదానికి ఈ లాడ్జి నిర్మాణమే నిదర్శనమని గిరిజనులు చెప్పుకుంటున్నారు. అల్లూరి సీతారామరాజు కొత్త జిల్లాగా ఏర్పడి అధికారుల బదలాయింపు జరిగిన తర్వాత కూడా భారీ నిర్మాణాలు అడ్డుకట్ట వేయారా అంటూ మన్యప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్థానిక అధికారులు బడానిర్మాణదారులతో కుమ్మకై అసలు విషయాలను ఉన్నత అధికారులకు తెలియ కుండా గోప్యం చేయడం వలన ఇటువంటి పరిస్థితి ఏర్పడుతున్నాయని ఆదివాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ, సహాయ కలెక్టర్ ధనుంజయ్ పాడేరు ఐటీడీఏ సబ్ కలెక్టర్ అభిషేక్ కొత్తబల్లుగుడ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలకు అతి సమీపంలో జరుగుతున్న భారీ లాడ్జి నిర్మాణాన్ని పరిశీలించి బినామీ పేరుతో ఎవరెవరు నిర్మాణం సాగిస్తు న్నారో విచారణ జరిపి తగు చర్యలు తీసు కోవాలని లాడ్జి నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో రాష్ట్ర మంత్రికు, ముఖ్యమంత్రి సీఎంఓ కార్యాలయనికి కూడా ఫిర్యాదు చేస్తామని ఈ ప్రాంత గిరిజనులు అంటున్నారు. మరి అల్లూరి జిల్లా ఉన్నతాధికారులు బినామీ పేరుతో జరుగుతున్న అక్రమ లాడ్జి నిర్మాణం పై ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.